## ANDHRA PRADESH HEAVY MACHINERY & ENGINEERING LIMITED

## NOTICE

NOTICE IS HEREBY GIVEN TO ALL THE MEMBERS OF ANDHRA PRADESH HEAVY MACHINERY & ENGINEERING LIMITED THAT 37th Annual General Meeting of the Members of the Company will be held on Saturday, the 27th day of September, 2014 at 3.00 P.M. at the Administrative Building-cum- Registered Office & Factory premises, Kondapalli - 521 228, to transact the following business :

**ORDINARY BUSINESS**

1. To receive, consider and adopt the Balance Sheet of the Company for the year ended 31st March, 2014 and the Profit & Loss Account as on that date together with the Auditors' Report, Comments of Comptroller and Auditor General of India along with the replies and report of Directors thereon.
2. To appoint a Director in place of Sri J. Sammaiah who retires by rotation and is eligible for re-election.
3. To appoint a Director in place of Sri Ram Prabesh Thakur, who retires by rotation and is eligible for re-election.
4. To appoint a Director in place of Sri K. Rajendra Prasad, who retires by rotation and is eligible for re-election.
5. To appoint a Director in place of Sri Juvva Seshagiri Rao, who retires by rotation and is eligible for re-election.
6. To fix the remuneration payable to the Statutory Auditors for the financial year 2014-15.

By order of the Board of Directors

**Registered Office**
KONDAPALLI-521 228
Krishna District.

Dated : **11th August, 2014**

sd/-
**V. Venkateswara Rao**
*Company Secretary &*
*Senior Manager (IA)*

---

**NOTES :**

1. A MEMBER ENTITLED TO ATTEND AND VOTE AT THE MEETING IS ENTITLED TO APPOINT A PROXY OR PROXIES TO ATTEND AND VOTE INSTEAD OF HIMSELF AND THE PROXY NEED NOT BE A MEMBER OF THE COMPANY.
2. Pursuant to the provisions of section 105 of the Compaines Act,2013, a person can act as a proxy on behalf of not more than fifty members and holding in aggregate not more than ten percent of the total Share Capital of the Company. Proxies duly completed, signed and stamped with Re.1 revenue stamp should be deposited at the Company's Registered Office not less than 48 hours before the time of the aforesaid meeting.
3. Corporate members intending to send their authorized representatives to attend the Meeting are requested to send a certified copy of the Board Resolution authorizing their Representative to attend and vote on their behalf at the Meeting.
4. The register of members and the share transfer books of the Company will remain closed from 20-09-2014 to 27-09-2014 (both days inclusive).
5. Members are requested to bring their Attendance Slip along with their copy of Annual Report to the Meeting.
6. The members are requested to inform PAN Number, E-mail ID to record in the Register of Members and any change in their address to the Registered Office of the Company for sending all correspondence.
7. Members other than SCCL and APIDC can send nominations before 5.00 P.M. on 12-09-2014 for election of one post of Director who was elected by shareholders other than SCCL and APIDC. Only those who have obtained Director identification Number from Ministry of Corporate Affairs, Government of India are eligible for the post of Director.

***

# ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ & ఇంజనీరింగ్ లిమిటెడ్

## నోటీసు

కంపెనీ సభ్యుల 37వ వార్షిక సాధారణ సమావేశం 2014 సెప్టెంబర్ 27వ తేదీ శనివారం మధ్యాహ్నం 3.00గంటలకు కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు - రిజిస్టర్డు ఆఫీసు, కంపెనీ ఆవరణలో, కొండపల్లి-521 228, కృష్ణాజిల్లాలో ఈ క్రింది కార్యక్రమాలు నిర్వర్తించే నిమిత్తం జరుగుతుందని ఇందుమూలంగా ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ & ఇంజనీరింగ్ లిమిటెడ్ సభ్యులందరకూ నోటీసు యివ్వబడుతున్నది.

**సాధారణ కార్యక్రమం**

1. 2014 మార్చి 31 నాటి ఆస్తి అప్పుల పట్టీని, అదే తేదీ నాటికి ముగిసిన సంవత్సరానికి కంపెనీ లాభనష్టాల ఖాతాను, వాటితోపాటు ఆడిటర్ల నివేదికను, భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వ్యాఖ్యలను, వాటికి సమాధానాలను మరియు డైరెక్టర్ల నివేదికను స్వీకరించడం, పరిశీలించడం మరియు ఆమోదించడం.
2. రొటేషన్ పద్ధతిపై పదవీ విరమణ చేస్తున్న శ్రీ జె. సమ్మయ్య గారి స్థానంలో ఒక డైరెక్టర్‌ను నియమించుట, మరియు వీరు తిరిగి ఎన్నికకు అర్హులు.
3. రొటేషన్ పద్ధతిపై పదవీ విరమణ చేస్తున్న శ్రీ రామ్‌ప్రబేష్ ఠాకూర్, గారి స్థానంలో ఒక డైరెక్టర్‌ను నియమించుట, మరియు వీరు తిరిగి ఎన్నికకు అర్హులు.
4. రొటేషన్ పద్ధతిపై పదవీ విరమణ చేస్తున్న శ్రీ కె. రాజేంద్రప్రసాద్, గారి స్థానంలో ఒక డైరెక్టర్‌ను నియమించుట, మరియు వీరు తిరిగి ఎన్నికకు అర్హులు.
5. రొటేషన్ పద్ధతిపై పదవీ విరమణ చేస్తున్న శ్రీ జువ్వా శేషగిరిరావు, గారి స్థానంలో ఒక డైరెక్టర్‌ను నియమించుట, మరియు వీరు తిరిగి ఎన్నికకు అర్హులు.
6. 2014-15 ఆర్థిక సంవత్సరమునకు చట్టబద్ధ ఆడిటర్లకు చెల్లించాల్సిన ప్రతిఫలాన్ని నిర్ణయించుట.

**బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వు ప్రకారం**

రిజిస్టర్డ్ కార్యాలయం
కొండపల్లి - 521 228
కృష్ణాజిల్లా.

ఆగష్టు 11, 2014

**సం/-**
**వి. వెంకటేశ్వరరావు**
**కంపెనీ సెక్రటరీ**
**& సీనియర్ మేనేజర్ (ఐ.ఎ.)**

---

**గమనికలు :**

1. సమావేశానికి హాజరై ఓటు చేయడానికి హక్కు వున్న సభ్యుడు తనకు బదులుగా హాజరయ్యేందుకు మరియు ఓటు చేసేందుకు ప్రాక్సీని లేదా ప్రాక్సీలను నియమించే హక్కు కలిగి వుంటాడు మరియు ఆ ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరం లేదు.
2. కంపెనీల చట్టం 2013లో పొందుపరిచిన విధంగా సెక్షన్ 105 ప్రకారము ఒక వ్యక్తిని, మొత్తము వాటాల పెట్టుబడిపై 10% మించకుండా వాటాలు కలిగిన 50 మంది సభ్యులకు మించకుండా వారి తరుపున ప్రాక్సీగా నియమించవచ్చు. సక్రమముగా నింపి రు.1 రెవెన్యూస్టాంపు అంటించి సంతకము చేసిన ప్రాక్సీ పత్రాలను పైన చెప్పబడిన సమావేశం నిర్వహించబడే సమయానికి ముందు 48 గంటలకు తక్కువకాని వ్యవధిలో కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో దాఖలు చేయాలి.
3. సమావేశమునకు హాజరగుటకు మరియు ఓటు చేయుటకు సభ్యులైన కంపెనీలు వారి అధికార ప్రతినిధులను సమావేశమునకు పంపించవలెనన్న తగువిధంగా సర్టిఫైడ్ బోర్డు రిజల్యూషన్ కాపీను పంపించవలసినదిగా కోరడమైనది.
4. వార్షిక సాధారణ సమావేశము నిమిత్తము కంపెనీ సభ్యుల యొక్క రిజిస్టర్ మరియు వాటాల బదలీ రిజిస్టర్లు 20-09-2014 నుండి 27-09-2014 వరకు (ఆ రెండు రోజులు కలుపుకుని) మూసి వేయబడి వుంటాయి.
5. సభ్యులను వారి వార్షిక నివేదికతో పాటు వారి హాజరు పత్రమును సమావేశమునకు తీసుకురావాల్సిందిగా కోరుచున్నాము.
6. సభ్యుల రిజిస్టర్‌లో నమోదు కొరకు సభ్యులను వారి యొక్క పాన్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి లను తెలియపరచవలసినదిగా కోరుచున్నాము. చిరునామాలో ఏదైనా మార్పు వున్న యెడల కంపెనీవారు ఉత్తర ప్రత్యుత్తరము పంపించుటకు వీలుగా సదరు మార్పును కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయమునకు తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.
7. ఎస్.సి.సి.ఎల్. మరియు ఎ.పి.ఐ.డి.సి. కాక మిగిలిన సభ్యులచే ఎన్నిక కాబడిన ఒక డైరెక్టర్ పదవి ఎన్నిక కొరకు 12-09-2014 సాయంత్రం 5.00 గం॥ల లోపుగా ఎస్.సి.సి.ఎల్. మరియు ఎ.పి.ఐ.డి.సి. కాక మిగిలిన సభ్యులు నామినేషన్లు పంపుకొనవచ్చును. మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్, భారత ప్రభుత్వము వారి వద్ద నుండి డైరెక్టర్ గుర్తింపు సంఖ్య (Director Identification Number) పొందిన వారు మాత్రమే డెరెక్టర్ పదవికి అర్హులు.

***